Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com   20 ఆదివారం, ఏప్రిల్ 2025   సంపుటి :2   సంచిక: 206   హైదరాబాద్   పేజీలు: 8   రూ.3/-




## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

### ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్



**హైదరాబాద్,ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.



## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

### కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం

### మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్

**అహ్మదాబాద్, ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

### కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

**హైదరాబాద్,ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.




## అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

### అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

### కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

### భావోద్వేగానికి గురైన హరీష్ రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్ధమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి.



Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..

# సంపాదకీయం

## బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్లమెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# మరోమారు హైడ్రా దూకుడు

## ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత

## మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళు న్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు– సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమతుల ఆహారం.. వ్యాయామం

## ఇవే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష వరల్డ్ లివర్ డే కార్యక్రమంలో అమిత్ షా

**హైదరాబాద్,ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**




సమతుల ఆహారంతో పాటు, తగిన వ్యాయామంతోనే ఆరోగ్యంగా ఉండగలమిన కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. దేశ యువత ఆరోగ్యంపై దృష్టిసారించాలని సూచించారు. దానివల్ల మరో 40–50 ఏళ్లు జీవించి, దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...తన వెయిట్ లాస్ జర్నీని వెల్లడించారు. తాను పాటిస్తోన్న




జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి. నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను. నేను ఎలాంటి అల్లోపతి మందులు, ఇన్సులిన్ తీసుకోవడం లేదు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహా వెయిట్ లాస్ జర్నీలో.. నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం. వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం రెండు గంటల వ్యాయామం, మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెప్తున్నానని మంత్రి వెల్లడించారు. ఇదివరకు ప్రధాని మోదీ కూడా ఇలాంటి సూచనలే చేసిన సంగతి తెలిసిందే. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు. అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జీవనశైలితో ముడిపడిన వ్యాధులతో మన ఆరోగ్యానికి భారీ ముప్పు పొంచిఉంది. ఊబకాయం వాటిల్లో ఒకటి. ఇది అనేక వ్యాధులకు మూలకారణంగా నిలుస్తోంది. 2050 నాటికి దేశంలో ఊబకాయుల సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఓ నివేదిక పేర్కొంది. ఈ సంఖ్య చాలా పెద్దది..భయపెట్టేది. నివేదికలోని అంశం వాస్తవరూపం దాలిస్తే..ప్రతిముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించా. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, సైక్లింగ్‌తో ఊబకాయం దూరమవుతుంది‘ అని మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# కుక్కల దాడిలో 15 మేక పిల్లలు మృతి....

**దోమ, ఏప్రిల్ 19 (తెలంగాణవీణ):**

దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో జిడి అంజిలయ్య అనే రైతు రోజు మాదిరిగానే సాయంత్రం వేళ తనకున్న 15 మేకలను షెడ్యూల్లో బంధించి రాత్రి వేళలో ఇంటికి చేరుకున్నాడు. ఉదయాన్నే పాల కొరకు వెళ్ళిన అంజిలయ్య కు మేక లన్నీ చెల్లాచెదురుగా మరణించి పడటం చూసాడు. అట్టి పరిస్థితిని తట్టుకోలేక శోక సంద్రంలో మునిగిపోయాడు. తాను ఎంతో కష్టపడి రెండు సంవత్సరాల నుంచి పెంచుకున్న మేకలన్నీ కూడా వీధి కుక్కల చేతిలో బలికవడం ఎంతో బాధాకరమని వాపోయాడు. ప్రభుత్వం సంబంధిత అధికారులు నన్ను ఆదుకోవాలని మొరపెట్టుకున్నాడు....



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# కనీసవసతులు కల్పించాలని ఆందోళన బాటపట్టిన అపార్టుమెంటు వాసులు...

-కాప్రా సర్కిల్ పరిధిలోని గుల్ మెహార్ రెసిడెన్సీవాసుల ధర్నా..-ఇస్తామన్న సౌకర్యాలు ఎక్కడ ? -పనిచేయని లిఫ్ట్-8 బ్లాకులకు ఒకే బోరు-గేటెట్ కమ్యూనిటీలో వసతులు లేవంటూ బాధితుల ఆందోళన






తెలంగాణవీణ, హైదరాబాద

మహానగరంలో బిల్డర్ల మాయ.... అరచేతిలో వైకుంఠం... చూపిస్తూ... సమస్యల వలయంలోకి నెట్టేస్తూ సొమ్ము చేసుకుంటున్న బిల్డర్లు... సకల వసతులంటూ ఆర్భటపు ప్రకటనలు... గెటెడ్ కమ్యూనిటీ, నిరంతర నిఘా... ఫుల్ సెక్యూరిటీ అంటూ మోడి బిల్టర్స్ తమను మోసం చేశారంటూ హైదరాబాద్ కాప్రా సర్కిల్ పరిధిలోని గుల్ మెహర్ రెసిడెన్సీ వాసులు ఆందోళన బాట పట్టారు. నెలల తరబడి సరైన వసతులు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నా బిల్డర్స్ పట్టించుకోవటం లేదని గుల్ మెహర్ రెసిడెన్సీ వాసులు గేటు ఎదుట ప్లాకార్డులు చేత పట్టి ధర్నానిర్వహించారు. గెటెడ్ కమ్యూనిటీ, అన్ని హంగులంటూ ఆర్భటపు ప్రకటనలు చూసి ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే ఉందని బాధితులు వాపోతున్నారు. మొత్తం 8 బ్లాకులకు కలిసి 7 బోర్లున్నాయనీ, మంజీరావాటర్, పార్కింగ్ సౌకర్యాలు, లిఫ్టు వసతి కల్పిస్తామని చెప్పిన బిల్డర్ కేవలం ఒకే బోరుతో అన్ని బ్లాకులకు చాలీచాలని నీటి సరఫరా చేస్తున్నారన్నారు. విద్యుత్, పార్కింగ్ సమస్యలతో సతమతమౌతు న్నామని చెబుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే బెధిరింపులకు పాల్పడుతూ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని వాపోతున్నారు. ఎన్నో ఆశలతో సొంతింటి కళ




నెరవేర్చుకున్నామనే ఆనందం లేకుండా పోతుందని, రిటైర్మెంట్ తో వచ్చిన డబ్బులతో ఇక్కడ ప్లాటు కొనుగొలు చేసి ఇబ్బందులకు పడుతున్నామంటున్నారు. పార్కింగ్ స్థలంలో డ్రైనేజీ, వర్షం నీరు నిలవడం, తరచూ విద్యుత్ సమస్యలు, లిఫ్ట్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాసీ రకంతో నిర్మాణపు పనులు చేపట్టారనీ భవనం పెచ్చులూడి పోతున్నాయనీ సదరు బిల్డరుకు చెప్పినా పట్టించు కోవటం లేదంటున్నారు. కలుషితమైన నీటి సరఫరాతో ఆనారోగ్యం బారిన పడుతున్నామనీ, నెలనెల నిర్వహన ఖర్చుల నిమిత్తం వేలాధి రూపాయాలు వసూలు చేస్తున్నా, కనీస వసతులు కల్పిండం లేదని బాధితులు చెబుతున్నారు. పనిచేయని సీసీ కెమెరాలు, లిఫ్టులు, సెక్యూరిటీ కేవలం అలంకారప్రాయంగానే మారాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు సరైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఫ్లాటు యజమానులు కోరుతున్నారు. ఇక్కడి రెసిడెన్సీలో 8 బ్లాకుల్లో 340 ప్లాట్లు ఉండగా ప్రస్తుతం 225 ఫ్లాట్లలో యజమానులు నానా ఇక్కట్లకు గురవుతున్నట్లు బాధితులు చెబుతున్నారు. రంగురంగుల బ్రోచర్లు, ఆర్భటపు ప్రకటనలు... భాగ్యనగరంలో బొలేడు ఆధునిక వసతులంటూ ఆర్భాటపు ప్రకటనకు ఆకర్షితులై ప్లాట్లు కొనుగొలు చేసి పలువురు గందరగోళ పరిస్థితుల మధ్య జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి వాటి పట్ల తస్మాత్ జాగ్రత్త ...

# దమ్మాయిగూడ మున్సిపాలిటీ సిబ్బంది జీతాలు చెల్లించాలని వినతి...

తెలంగాణవీణ, కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బందికి గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని బీజేపీ నేతలు శనివారం మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జీతాలు సకాలంలో అందకపోవటంతో సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమీపంలోనే ఉన్న నాగారం మున్సిపాలిటీలో సిబ్బందికి ఫిబ్రవరి జీతాలు ఇచ్చారనీ, దమ్మాయిగూడలో ఎందుకు ఇవ్వడం లేదని నేతలు ప్రశ్నించారు. వెంటనే సిబ్బందికి వెతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఆందోన నిర్వహిస్తామన్నారు. కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మెన్ కౌకుట్ల చెంద్రారెడ్డి, బీఎంఎస్ నాయకులు రాము, మోర నాగమల్లా రెడ్డి, సామల భరత్ రెడ్డి , డొంకెన రవీందర్ గౌడ్, రామిడి బాపి రెడ్డి, మహిళా మోర్చా మునిసిపల్ అధ్యక్షురాలు రోత్తమ్ ప్రశాంతి, దాసరి సరెండర్ రెడ్డి, దసారం సతీష్ కుమార్, కే కుమార్, జరిపిటి ఆంజనేయులు, తడుక కృష్ణ, సాయికృష్ణ చారీ, చక్రపాణి, ర్ సురేష్, బీజేపీ నాయకులున్నారు.



# బీజేపీ ఒకే దేశం ఒకే ఎన్నిక

## అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా ఈటెల

తెలంగాణ వీణ బాచుపల్లి

దేశ వ్యాప్తంగా ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు పై ప్రజలకి అవగాహన కల్పించాలని బీజేపీ తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ శ్రీకృష్ణ గార్డెన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా అవగాహన సదస్సు జరిగింది.ప్రధాన వక్తగా విశ్రాంత ఇన్కమ్ టాక్స్ ఐఆర్ఎస్ ఆఫీసర్ తీపి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరై ఒకే దేశం ఒకే ఎన్నిక అవశ్యకతను వివరించారు.కార్పొరేషన్ మరియు జిల్లాలో గల వివిధ రంగాలకు చెందిన మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు జాతి నిర్మాణం జరగాలంటే ఒకే ఎన్నిక ఒకే దేశం అవసరమని తద్వారా ఎన్నికల ఖర్చు అవినీతి తగ్గి అభివృద్ధి చెందుతున్న దేశాల చెంతన భారతదేశం చేరుతుందని అన్నారు.మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ముందుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నేతలు కొల్లి మాధవి,మూగ జయ శ్రీ,జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి బిసి మోర్చా నాయకులు దివాకర్,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,మండల అధ్యక్షులు నరేంద్ర చౌదరి,బిక్షపతి,ప్రసాద్ రాజు,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 19 :

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవోలు మమతాభాయి, గీత రెడ్డి లు అన్నారు. మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంల్లో శనివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో లబ్ధిదారులగా అర్హులైన నిరుపేదలను గుర్తించే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు వినుత్నరెడ్డి, మంగతాయారు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు మెరుగైన ఆరోగ్య కోసం పోషకాహారం తీసుకోవాలి

తెలంగాణ వీణ/తార్నాక:

తార్నాక డివిజన్లోని ఆర్యనగర్, శాంతినగర్ అంగన్వాడి కేంద్రాల్లో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులతో సమావేశం నిర్వహించారు. అందరూ కలిసి పోషణ పక్షం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ మనం నిత్యం తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలన్నారు. చౌకగా దొరికే ఆహార పదార్థాలను పోషక విలువలు ఉండేలా తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని వారికి తెలియజేశారు. అంగన్వాడి సేవలను వివరిస్తూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం, పాలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చంద్రమణి, బాలమణి, సిబ్బంది. స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# ఏఎస్ రావునగర్ లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ప్రారంభం...

తెలంగాణవీణ, కాప్రా

కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ అణుపురం కాలనీలో లో ఆకాష్ ఇనిస్టిట్యూట్ 15వ బ్రాంచ్ ను ఆకాష్ ఇనిస్టిట్యూట్ తెలంగాణ స్టేట్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ దేశంలో 340 బ్రాంచులున్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం 14 బ్రాంచ్ లు ఉన్నాయని, విద్యార్థుల డిమాండ్ మేరకు ఏఎస్ రావు నగర్ లో 15వ బ్రాంచ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే జేఈఈ, నీట్ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా ఎనిమిది తొమ్మిది పది తరగతులలో నీట్ జెఈఈ ఫౌండేషన్ కోర్సు కు ఏఎస్ రావునగర్ బ్రాంచ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు నీట్, జెఈఈ కోర్సులలో రెండు సంవత్సరాల దీర్ఘకాలిక కోర్సును అందజేస్తున్నామ ని తెలిపారు. ఏఎస్ రావునగర్ బ్రాంచ్ ను ఏఎస్ రావు నగర్, ఈసీఐఎల్, దమ్మాయిగూడ, కుషాయిగూడ, నాగారం, ఘట్కేసర్, కీసర తదితర ప్రాంత విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇనిస్టిట్యూట్స్ రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ భరత్ మండడి, దక్షిణ ప్రాంతీయ కార్యకలాపాలు నిశాంత్ శ్రీవాస్తవ, సెంటర్ హెడ్ దీపక్ కుమార్ తులా, ఎడి అకాడమిక్స్ కె.వి రామంజనేయులు, ఏరియా సేల్స్ హెడ్ కె.వి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## ట్రాఫిక్ ఏసిపి వెంకటే రెడ్డి

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 19 :

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పరించి రోడ్డు ప్రమాదలను అరికట్టాలని ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. తూముకుంటలో మేడ్చల్ ట్రాఫిక్ ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు., ట్రాఫిక్ రూల్స్ పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. విశ్వవిశ్వాని కాలేజ్ స్టూడెంట్స్, తూముకుంట, దేవరయంజాల్ నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ దశరధ, ప్రజలు పాల్గొన్నారు








# ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/ చేగుంట**

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి వందల సంఖ్యలో కార్లలో చేగుంట బస్టాండ్ దగ్గరికి వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా గాంధీ చౌరస్తా వరకు వెళ్లారు, కార్యకర్తలు, నాయకులు, జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ వెళ్లారు, గాంధీ చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు, గాంధీ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించడం జరిగింది, జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,






# తార్నాకలో రన్ ఫర్ జీసెస్ ర్యాలీ

**తెలంగాణ వీణ/తార్నాక:**

ఈస్టర్ వేడుకల్లో భాగంగా తార్నాకలోని సౌత్ లాలాగూడ సెంటినరీ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బాప్టిస్టు చర్చి ప్రసిడెంట్ ఎం. క్రిస్టోఫర్ జెండా ఊపి ప్రారంభించారు. తార్నాక, లాలాపేట, శాంతినగర్ మీదుగా మల్కాజిగిరి వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో బాప్టిస్టు సంఘం ఉపాధ్యక్షుడు బైరపాక ప్రవీణ్ కుమార్, సెక్రటరీ వరకుమార్, జాయింట్ సెక్రటరీ డి. శ్యామ్సన్, కోశాధికారి ఎం గౌతమ్కుమార్, పాస్టర్లు రెవరెండ్ పిజే ప్రకాశం, రెవరెండ్ ఎం. విద్యాసాగర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.







# ఈస్టర్ శుభాకాంక్షలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనా సాల్మోన్రాజ్, బిషప్(పిఏఎం), వి. జోషప్ తదితరులు క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఈస్టర్ వేడుకలను పురస్కరించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈస్టర్ సండే వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా జరుపుకోవాలనీ పిలుపునిచ్చారు. సర్వమానవాళి పాప విమోచన కోసం శిలువలో మరణించి మూడవ రోజు తిరిగి లేచారని అదే ఈస్టర్ అని పేర్కొన్నారు.




# భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలురావు

## అవగాహన సదస్సు లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్







**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 19**



భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉపయోగ పడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణిలోని సమస్యలను తొలగించి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీని వలన ప్రతి ఒక్కరి భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుందని అన్నారు. ధరణిలో సమస్యలను, దాని వల్ల నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసిఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అనుభవం కలిగిన రిటైర్ ఉద్యోగులు, నిపుణులు ఎంతో మందితో చర్చించి ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు. ధరణిలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారులు, హక్కులు లేకుండా, ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరు కోర్టుకు వెళ్లలేనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టరు తెలిపారు. కోర్టులకు వెళ్లకుండా రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతి చట్టంలో తహసీల్దారు స్థాయి నుండి సిసిఎల్ఎ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. ధరణిలో భూ కొనుగోలు, అమ్మకాలే కాకుండా భూరికార్డులలో పేర్ల మార్పులకు కూడా చాలా ఇబ్బంది కలిగిందని అన్నారు . ధరణిలో నష్టపోయినవారు ఇప్పటికి కొత మంది కి న్యాయం జరగలేదని, భూ భారతి చట్టం ద్వారా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. ధరణిలో విఆర్ఒ వ్యవస్థను తీసివేయడం ద్వారా గ్రామాలలో రైతుల చిన్న చిన్న భూసమస్యలు పెరిగిపోయాయన్నారు. ఇప్పుడు గ్రామ పరిపాలనాధికారి నియామకాలతో గ్రామ సమస్యలను తహాసీల్దారు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా భూభారతిలో ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో శాటిలైట్ ఆధారంగా భూమికి సంబంధించి సర్వే చేసిన కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని, తద్వారా చాలా పకడ్బందీగా మ్యాపింగ్ ఉంటుందని కలెక్టరు తెలిపారు. ఈ భూధార్ విజయవంతమైతే భవిష్యత్తు తరాలకు ఏలాంటి భూ ఆక్రమణ సమస్యలు ఉండబోవన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకుగాను అధిక సంఖ్యలో సర్వేయర్లు అవసరమని, త్వరలోనే వేల సంఖ్యలలో సర్వేయర్లను నియమించేందు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఉదాహరణకు ధరణి వల్ల లక్ష్మాపూర్ లోనే చాలా భూసమస్యలు ఉన్నాయని, భూ భారతి ద్వారా ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తామని కలెక్టరు అన్నారు. ఈ అవగాహన సదస్సులో నిపుణులు భూభారతి చట్టం పై మీకందరికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని, తర్వాత చట్టంలో ఏమి ఉన్నది అనే విషయాన్ని మీ ఊర్లో ప్రతి క్కరికి అర్థమయ్యేలా మీరు మిగిలిన వారికి చెప్పాలన్నారు. అంతే కాకుండా జన సమూహాలుగా ఉండే కార్యక్రమాలలోఈ చట్టం గురించి మీరు మాట్లాడుకోవాలని కలెక్టరు కోరారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ చిక్కులు లేని హక్కుల భూరికార్డులు ఉన్నరాష్ట్రాలలోనే వాణిజ్య, వ్యాపార రంగాలలో పెట్టుబడులు ఎక్కువగా వస్తాయని, తద్వారా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపుకలెక్టర్విజయెందర్ రెడ్డి, ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింలు, మూడుచింతలపల్లి తహాసీల్దారు నర్సింహారెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ అదృశ్యం


**తెలంగాణ వీణ/ఓయూ:**

తార్నాకకు చెందిన ఓ వృద్ధ మహిళ అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తార్నాక స్నేహపురి కాలనీ భాగ్యశ్రీ అపార్టుమెంట్లో నివాసం ఉంటున్న తన కుమార్తె కె. మౌనిక బి. విజయలక్ష్మి (59) గత నాలుగేళ్ల నుంచి ఉంటుంది. కూతురు పిల్లలను చూసుకుంటుంది. కుమార్తెకు తనకు మధ్య తలెత్తిన కుటుంభ వివాదాల నేపద్యంలో గురువారం సాయంత్రం 6 గంటలకు విజయలక్ష్మి ఇంట్లో నుంచి చెప్పాపెట్టకుండా బయటకు వెళ్లింది. ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో మౌనిక ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బాడ్మింటన్ ఎంపైర్ అభ్యర్థుల కొరకు దరఖాస్తు స్వీకరణ


**తెలంగాణవీణ, హైదరాబాద్**



తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించే జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ఎంపైరింగ్ బాధ్యతలు నిర్వహించడానికి నూతన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు టెక్నికల్ అఫీషియల్స్ కమిటీ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి కె. శ్రీమివాస్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి 29 వరకు కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మెంటన్ అకాడమీ, గచ్చిబౌలి, హైదరాబాద్లో అర్హత పరీక్షలు జరగనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు 21 నుంచి 35 వయస్సు లోపు ఉండాలని, ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉండాలని తెలిపారు. టోర్నమెంట్ బాధ్యతలు ఇచ్చినప్పుడు ఆరోజు ప్రకారం గౌరవ వేతనం ఉంటుందనిచెప్పారు. ఆసక్తి ఉన్నవాళు పేర్లు నమోదు చేసుకొనటానికి ఏప్రిల్ 22 తేదీ వరకు ఉంటుందని చెప్పారు. ఇతర వివరాల కోసం 9848015443 నంబర్లో సంప్రదించాలని కోరారు.

# ఉమ్మడి శామీర్ పేట్ ను కుదిపేసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 19 :**



ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా రోడ్ల పై చెట్లు విరిగి పండగ, పండ్ల తోటలు, వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయి. శనివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం ఉమ్మడి శామీర్ పేట్ మండలాన్ని కుదిపేసింది. మూడుచింతలపల్లి, శామీర్పేట మండలంలోని పలు గ్రామాల్లో రేకుల, పెంకుటిండ్లు స్వలంగా ధ్వంసమయ్యాయి. దీంతో ప్రజలు, రైతులు ఆర్థకంగా నష్టం వాటిల్లిందని వాపోయారు. సురేందర్రెడ్డికి చెందిన మామిడితోటలో మామిడి పంట నేలరాలింది, వరి పైరు నేలకు ఒరగడంతో రైతులకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.





తెలంగాణ వీణ
నిజం నిర్భ తెలుద్దాం..
జనరల్
20 ఆదివారం, ఏప్రిల్ 2025

# మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి...మేకల సారంగపాణి

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన అంజని కుమార్ యాదవ్ బాధ్యతాయుతంగా వ్యవహరించవలసింది పోయి మతిభ్రమించి మచ్చలేని నాయకుడు, నిజాయితీపరుడైన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పై చేసిన వాక్యాలను వెంటనే ఉప సంహరించుకోవాలని లేకుంటే సికింద్రాబాద్ నియోజకవర్గంలో తిరగనియ్యమని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సీతాఫల్మండిలో మాట్లాడుతూ కల్లు తాగిన పిచ్చి కోతిలా అంజన్ కుమార్ మాట్లాడారని ఇది అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్లో మతిభ్రమించి మాట్లాడారని ఇది మంచి పద్ధతి కాదని సారంగపాణి అన్నారు. సొంత పార్టీలో ఉనికి కోల్పోయిన అంజన్ కుమార్ యాదవ్ సహనం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులను పైన కూడా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వారి మందలింపుతో దిక్కుతోచని పరిస్థితులలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై అక్కసు వెళ్ళిబోసున్నారని వెంటనే అన్న మాటలపై బహిరంగ క్షమాపణ చెప్పి తను చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని లేకుంటే ఆంజన్ కుమార్ యాదవ్ ఎక్కడ తిరుగుతే అక్కడ అడ్డుకుంటామన్నారు. ఈ సందర్భంగా నాయకులు అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను సీతాఫల్మండి శివాజీ విగ్రహం దగ్గర కార్యకర్తలందరూ కలిసి దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందాడి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి,కనకట్ల హరి, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, ఆకారం రమేష్, వెంకటేష్ గౌడ్, శారదా ఉడుత మల్లేష్, వీరన్న,



ప్రకాష్ గౌడ్, ప్రభు గుప్తా,సేతు మహేష్, అంబాల రాజేశ్వరరావు, రాము వర్మ, గణేష్ ముదిరాజ్, ఇవి నరేష్, ఉపేందర్ యాదవ్, సౌందర్య, ఆదర్శ ముదిరాజ్, సింహాచలం బాబు, ఈ ఎల్ ప్రతాప్, ముత్తు మంజుల, పస్తం కుమార్, కరుణాకర్, ఆకుల సంపత్, హంసరాజ్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి చేగుంట నర్సింగ్ మండలం లో ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/ చేగుంట**

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల ఉపాధ్యక్షులు వినోద్,మండల కోఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తూప్రాన్ టోల్ ప్లాజా నుండి నర్సింగ్ చారి హాస్పిటల్ వరకు వందల సంఖ్యలో కార్లలో వచ్చి అనంతరం అక్కడనుండి ర్యాలీగా చౌరస్తా వరకు వెళ్లారు, కార్యకర్తలు, నాయకులు, జై కాంగ్రెస్, జై చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జై శ్రీనన్న, నినాదాలు చేస్తూ వెళ్లారు, చౌరస్తా వద్ద చెరుకు శ్రీనివాస్ రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాలతో సన్మానం చేశారు, చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు కేకు తినిపించడం జరిగింది, జన్మదిన వేడుకల్లో అంచరి రాజేష్, మాజీ టెలికామ్ బోర్డు మెంబెర్, శ్రీధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు, రాజేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, మండల బిసి సెల్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు యాదగిరి యాదవ్, సంపత్ రెడ్డి, బాచి, బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు,




# మూలం సంతకు విశేష స్పందన

**తెలంగాణ వీణ/తార్నాక:**

గ్రామభారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ మూలం సంతను శనివారం తార్నాకలోని మర్రి కృష్ణాహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, సంస్కారం అందించేదే ఈ మూలం సంత అని పేర్కొన్నారు. కావునా ప్రజలందరూ దీన్ని ఆదరించాలనీ కోరారు. ఈ సంతలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుంచి చేతి వృత్తుల వారు, రైతులు దాదాపు 80కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. ఇందులో పర్యావరణ పరిరక్షణ, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే వ్యవసాయ, గోఆధారిత వస్తువులను విక్రయానికి అందుబాటులో ఉంచారు. తార్నాక పరిసర ప్రాంతాల నుంచి వినియోగదారులు అధిక సంఖ్యలో సంతన సందర్శించారు. 20 వన మూలికలతో తయారు చేసిన దవా చాయ్ని ఉచితంగా అందించారు. సౌపర్ణిక హెల్త్ అండ్ ఫుడ్ ప్రోడక్ట్ తార్నాక వారు ఏర్పాటు చేసిన దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారాలకు ఆదరణ.. కొర్రలు, ఊదలు, సామలు, అరికెలు, ఆండ్రు కొర్రలు, రాగులు వంటి మిల్లెట్లతో తయారు చేసిన ఇడ్లీ, దోశ రవ్వ, మిల్లెట్. తాటి బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలు దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారపదార్థాలు అని నిర్వాహకులు కల్యాణి తెలిపారు. మన పూర్వీకులు ఈలాంటి ఆహారం తీసుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. అందుకే బ్యాక్ టూ రూట్స్ అనే లక్ష్యంతో ఈ మూలం సంత ఏర్పాటు చేస్తుందన్నారు. మిల్లెట్ ఆహారంగా తీసుకోవడం. ద్వారా గ్లైసమిక్ ఇండెక్స్ కంట్రోల్లో ఉంటుందన్నారు. వీటికి ప్రస్తుతం ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ మూలం సంతలో మిల్లెట్తో తయారు చేసిన లడ్డులు, మురుకులు, చక్రాలు, చిక్కీలు వంటి ఇన్స్టంట్ ఆహారాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృష్ణారెడ్డి, మల్లేషం, గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ,ప్రధాన కార్యదర్శి మోహన్ తదితరులున్నారు.





# తార్నాక నారాయణ సీఈఓ పాఠశాల విద్యార్థిని అథర్వ కొండా సీఎన్ఏ పిఎస్ జోసా లో ఆల్ ఇండియా సెవెంత్ ర్యాంక్ కైవసం

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

తర్నాక నారాయణ సి ఓ పాఠశాల విద్యార్థి సి ఎన్ ఎ పి ఎస్ %జచీూరాూ (జీూరాూ%), జె ఓ ఎస్ ఏ లో ఆల్ ఇండియా సెవెంత్ ర్యాంక్ సాధించిన అథర్వ కొండాజి "ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి. ఇతనిని రవీంద్రభారతిలో

2 వ సంవత్సర అవార్డు ఫంక్షన్లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా" సి.ఎస్. కృష్ణప్రసాద్ రావు, పి. మురళికృష్ణ, డా. ఎమ్. రామేశ్వర్ రావు, జీఎం.గోపాల్ రెడ్డి, నాగేంద్ర ప్రతాప్, వైస్ ప్రెసిడెంట్, ఏజీఎం బాల పరమేశ్వరావు, కో డీన్ పవన్ కుమార్ శర్మ, స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ వి గురు రాజ్ పాల్గొని విద్యార్థికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర లో అమలు చేయాలని. రామంతపూర్ లో భారీ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు

**తెలంగాణ వీణ, ఉప్పల్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ... అమిత్ షా నేత్రుత్వంలో కేంద్రప్రభుత్వం లోక్ సభ,రాజ్యసభలలో ఆమోదంపొందిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ శివాజీ విగ్రహం నుండి డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, వక్ఫ్ బోర్డు బాధిత ముస్లిం సోదరులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.





# తెలుగు బాష ను కాపాడుకుందాం గుర్రం రమేష్..

**తెలంగాణ వీణ/ఓయూ:**



తెలుగు బాషా కనుమరుగై పోతున్న ఈ రోజుల్లో తెలుగు నీ ప్రోస్తహించాలిసింది పోయి ఇంటర్ లో ప్రభుత్వ కళాశాల్లల్లో సంస్కృతం ప్రవేశ పెట్టడం శోచనీయం, ఇప్పుయికే ప్రయివేట్ కళా శాల్లాల్లో మార్కులకోసం జీవితం లో ఎప్పుడు పనికిరాని సంస్కృతం 90% కళా శాల్లాల్లో బోదిస్తున్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైనా వుంది, ఇంటర్ బోర్డు గవర్నమెంట్ కళాశాల్లాల్లో సంస్కృతం ప్రవేశపెట్టే ఆలోచనని మానుకోవాలి. అంతే కాక ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు తెలుగు భాషని తప్పనిసరి చేసి తెలుగు భాష నీ కాపడాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రైగ్రేసీవ్ రికాగ్నాయిస్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్గుర్రం రమేష్ అన్నారు.

# కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన బేడ బుడగ సంఘం కులం ప్రతినిధులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను బేడ బుడగ సంఘం నాయకులు శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని వారి దృష్టికి తీసుకపోవడం జరిగింది. అదేవిధంగా ఏ గ్రూపులో 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏ గ్రూపులో మేజర్ కులమైన బుడుగ జంగాలకు చైర్మన్ ఇవ్వాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ. రాష్ట్ర కో సెక్రెటరీ కళ్లెం ముత్తు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దేవుడు కుమార్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర జంగయ్య. కుల పెద్దలు పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల అక్రమాలను అరికట్టాలి : ఏబీవీపీ

**తెలంగాణ వీణ/ఓయూ:**




ఇంటర్ అడ్మిషన్ లను ఆన్లైన్ ద్వార చేపట్టాలి. దానికోసం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి.నిబంధనలకు విరుద్ధంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా తెరిచిన కాలేజీలను వెంటనే మూసివేయాలి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హైదరాబాద్ మహానగర శాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య గారికి బోర్డ్ కార్యాలయం నాంపల్లి లో వినతిపత్రం అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వి తేజ మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ , కార్పొరేట్ కళాశాలలు విద్య సంవత్సరం మొదలు కాకముందే అడ్మిషన్లు తీస్కొని తల్లి తండ్రుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేస్తున్నాయి అని ఆరోపించారు. ఇంటర్మీడియట్ ప్రవేశాలు కూడా డీఓఎస్ టీ తరహా ఆన్లైన్ చేసి, ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించిన కొన్ని కళాశాలలు మొదటి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండోవ సంవత్సర తరగతులు ప్రారంభించారని దీనివల్ల విద్యార్థులు మానసికంగా దెబ్బ తింటున్నారు అని అన్నారు. కొన్ని కళాశాలలు అయితే పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులను జాయిన్ చేసుకొని ఇప్పటి నుండే తరగతులు నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఇన్ని అక్రమాలు జరుగుతున్న ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు మాత్రం ఏమి పట్టనట్టు ఉంటున్నారు వెంటనే ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసిన కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని దానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిటీ జాయింట్ సెక్రెటరీస్ నందిని ,ఆదిత్య ,భరత్ జిల్లా కన్వీనర్లు హరి ప్రసాద్,ఉదయ్ ,విక్రమ్ ,శివకృష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి.. నిరవధిక సమ్మె..

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ను రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి వర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మూడు శాతం వార్షిక పెరుగుదలతో బేసిక్ ం డీఏంహెచ్ఆర్ఏ వేతనం ఇవ్వాలని కోరారు. గత 15 నెలల నుంచి వివిధ సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం, చర్చించడం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీ.ఓ.నెం.21తో తమ ఉద్యోగాలకు అభద్రత ఏర్పడిందని వాపోయారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తక్షణమే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తమకు అనుకూలంగా గట్టిగా వాదించి, ఇప్పుడు మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. స్వార్ధ ప్రయోజనాలతో కొంతమంది అధికారులు తమకు నష్టం చేయాలనే దురుద్దేశంతో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే యూనివర్సిటీలలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాండయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన బేడ బుడగ సంఘం కులం ప్రతినిధులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను బేడ బుడగ సంఘం నాయకులు శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని వారి దృష్టికి తీసుకపోవడం జరిగింది. అదేవిధంగా ఏ గ్రూపులో 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏ గ్రూపులో మేజర్ కులమైన బుడుగ జంగాలకు చైర్మన్ ఇవ్వాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ. రాష్ట్ర కో సెక్రెటరీ కళ్లెం ముత్తు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దేవుడు కుమార్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర జంగయ్య. కుల పెద్దలు పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.







# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోలు

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మెదక్, ఏప్రిల్ 19 తెలంగాణ వీణ**

శనివారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి ఇతర జిల్లా అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా తడిసిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల






ధాన్యం, యాసంగిలో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలులో.ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు జరిగిందని, యాసంగి పంట కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోలు చేయాలని సూచించారు. వానా కాలం పంట కొనుగోలుపై కలెక్టర్లను, అదనపు కలెక్టర్లును, పౌర సరఫరాల అధికారులను, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, సహకార సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పరికరాలు కొరత ఉంటే తక్షణమే కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం బియ్యంలో నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధిక ధర అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా విక్రయాలు చేసుకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. మన రాష్ట్రంలో ప్రజలు దొడ్డు రకం బియ్యం తినడం మానేశారని ఆపేసారని తెలిపారు. 84 శాతం జనాభాకురాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అయిందని, పేదలు, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో తీసుకుంటున్నారని దీని ద్వారా 84 శాతం జనాభాకు ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై సన్నద్ధత పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహకార సంఘాలు, మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 ధరలను సూచించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలుమహిళా సమాఖ్యలకుకేటాయిస్తున్నామని, గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై డిఆర్డీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన జాగ్రత్తల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా గుర్తింపునకు మార్కింగ్ చేయనున్నట్లు తెలిపారు.

## పాటన్ చెరు లో రన్ ఫర్ జీసస్ - డాక్టర్ కే ఏ పాల్

**పాటన్ చెరు / తెలంగాణ వీణ**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్, భేల్, రామచంద్రపురం, పటాన్ చెరు వరకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గం క్రిస్టియన్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు మైత్రి గ్రౌండ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కే ఏ పాల్ పాల్గొన్నారు. రామచంద్రపురం లో రన్ పర్ జీసస్ ర్యాలీ లో డాక్టర్ కె ఏ పాల్ ప్రారంబించారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో నిర్ధారణలో శాంతి దూతగా పనిచేశానన్నారు. అన్ని కులాలను మతాలను గౌరవిస్తామన్నారు. ప్రవీణ్ పగడాలను తాగుబోతుగా ఈ ప్రకటించడం చాలా ఘోరమని అన్నారు. తనను హత్య చేసే ఆక్సిడెంట్ గా చిత్రకరించారన్నారు. ప్రజలందరూ నన్ను ప్రధానిగా కోరుకుంటున్నారు. తనకు 18 పార్టీల సహకారం తనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పటాన్ చెరు మైత్రి గ్రౌండ్ లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాశాంతి పార్టీ అధినేత కే ఏ పాల్ పటాన్ చేరు మైత్రి గ్రామంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేఏ పాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం 10 వేల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉందని అన్నారు. అను అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అప్పుల వారం నుండి కాపాడి అభివృద్ధి చెందేలా చేస్తానని అన్నారు. అలాగే పాస్టర్ ప్రవీణ్ యాక్సిడెంట్ గా చనిపోలేదని ఆక్సిడెంట్ లో క్రియేట్ చేశారని అన్నారు. 190 దేశాలు ప్రధానలు తనని ప్రధానిగా కోరుకుంటున్నారని అన్నారు. మతాలకు కచ్చితంగా చాలామంది వేల కోట్ల రూపాయల పింఛన్లు అందించాలని అన్నారు. 38 మంది బీజేపీ ఎంపీ లు తనని ప్రధానిగా కోరుకుంటున్నారని అన్నారు.




## సీనాఫ్స్ ఒలంపియాడ్ పరీక్షలో పరీక్షల్లో నారాయణ విద్యార్థి విజయకేతనం

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో 2024-2025 సంవత్సరంలో సీనాఫ్స్ ఒలంపియాడ్ పోటి పరీక్షల్లో ఐ ఎస్ ఎస్ ఓ ఆల్ ఇండియా స్టేట్ లెవెల్ మొదటి ర్యాంక్ సాధించిన నాలుగో తరగతి విద్యార్థి ఎస్. వర్షిక రెడ్డి కి రవీంద్ర భారతి లో శుక్రవారం అవార్డు ఫంక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి. ఎస్ కృష్ణ ప్రసాద్ రావు, పి మురళీకృష్ణ, డాక్టర్ ఎం. రామేశ్వరరావు, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జి ఎం గోపాల్ రెడ్డి, నాగేంద్ర ప్రతాప్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆవార్డు వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాల ఏ జీ ఏం బాల పరమేశ్వరరావు, ఉప్పల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, వైస్ ప్రిన్సిపాల్ , తల్లిదండ్రులు హాజరయ్యారు. ఏ జీ ఎమ్ బాల పరమేశ్వర్ మాట్లాడుతూ.. వర్షికా రెడ్డి ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని, విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్య నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు వర్షికా రెడ్డి ని అభినందించి ప్రశంస పత్రాన్ని, ట్యాబ్ నీ, మెమెంటో ను,బహుమతిని అందజేశారు.







# ధోనీపై వెటకారంగా స్పందించిన అశ్విన్

2025 ఐపీఎల్ ప్రారంభం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ ధోనీ గురించి తెగ చర్చ నడుస్తోంది. ముఖ్యంగా సీఎస్కే మ్యాచ్ ఉంటే చాలు, ఇక కామెంటరీ ప్యానెల్?లో చర్చంతా మహీ గురించే ఉంటుంది. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. తాజాగా చెన్నై సీనియర్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ధోనీ విషయంపై కాస్త వెటకారంగా స్పందించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్?లో ప్రస్తుత ఐపీఎల్? గురించి మాట్లాడాడు. ఈ ప్యానెల్??లో అశ్విన్?తోపాటు మరో ఇద్దరు క్రికెట్ ఎక్స్?పర్ట్?లు కూడా ఉన్నారు. ఈ చర్చలో ఒక సమయంలో ధోనీ ప్రస్తావన వచ్చింది. 'అశ్విన్ నువ్వు తమిళనాడు ప్రీమియర్ లీగ్?లో నీ జట్టును అద్భుతంగా నడిపించావు. నువ్వు కెప్టెన్సీ వహించిన జట్టు %చీూ% టైటిల్ నెగ్గింది. అందుకే జట్టుకు కెప్టెన్సీ చాలా ముఖ్యమని నేను నమ్ముతాను. అందుకే కెప్టెన్? అంటే సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, తలా ధోనీలా ఉండాలి' అని ప్యానెల్?లోని ఓ వ్యక్తి అనగానే, అశ్విన్ వెంటనే కలుగజేసుకున్నాడు.'ష్, ష్' అంటూ ధోనీ గురించి, చెన్నై గురించి మాట్లాడొద్దని సైగలు చేశాడు. దానికి ప్యానలిస్ట్? కూడా స్పందించాడు. 'నువ్వు అలా అనకూడదు. ఇక్కడ నేను ఓ ప్రేక్షకుడిగా మాట్లాడతాను' అని అన్నాడు. ప్రస్తుతం ఇది కాంట్రవర్సీ అయ్యింది. అశ్విన్? ఇలా ప్రవర్తించడం ఏ మాత్రం కరెక్ట్ కాదంటూ ధోనీ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే ఇటీవల అశ్విన్ ఛానెల్?లో చెన్నై జట్టు గురించి ఓ చర్చ జరిగింది. దీనిపై క్రికెట్ ఎక్స్?పర్ట్? ఒకరు చెన్నై కోచ్ ఫ్లెమింగ్?ను ప్రశ్నించగా, తనకు 'అశ్విన్ యూట్యూబ్ ఛానెల్' గురించి తెలియదు అని రిప్లై ఇచ్చాడు. అసలు అశ్విన్?కు ఓ ఛానెల్ ఉందన్న విషయం తనకు తెలియదని, తాను అలాంటివి ఫాలో అవ్వనని అన్నాడు. దీంతో ఇకపై చెన్నై మ్యాచ్?ల గురించి తన ఛానెల్?లో చర్చించకూడదని అని అశ్విన్ నిర్ణయించుకున్నట్లు తేల్చి చెప్పాశాడు. ఈ కారణంగానే తాజా చర్చలో ధోనీ, చెన్నై ప్రస్తావన రాగానే అశ్విన్ 'వద్దు' అన్నట్లు సైగలు చేశాడు.

# ఎండ దెబ్బకు తాళలేకపోయిన ఆటగాళ్లు







ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ మధ్య అహ్మదాబాద్‌లో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ సందర్భంగా అహ్మదాబాద్‌లో వేడికి ఆటగాళ్లు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అక్షర్ పటేల్, ప్రసిద్ధ్ కృష్ణ సహా పలువురు ఆటగాళ్లు ఎండ దెబ్బతు తాళలేకపోయినట్టు కనిపించారు. ఉష్ణోగ్రత ఎక్కువ ఉండటంతో గుజరాత్ పేసర్ ఇషాంత్ శర్మ గ్రౌండ్ నుంచి బయటకు వెళ్లిపోయి తలపై గుడ్డ వేసుకొని కూర్చొన్న వీడియో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో ఇషాంత్ శర్మ మూడు ఓవర్లు వేసి ఒక వికెట్ తీసుకున్నాడు. ఐపీఎల్‌లో భాగంగా జరుగుతున్న 35వ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై టాస్ గెలిచి గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఇప్పటి వరకు ఆ జట్టు ఆరు మ్యాచ్‌లు ఆడింది అందులో నాలుగు విజయాలతో మూడో స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు మ్యాచ్‌లకు గాను ఐదింట్లో గెలిచింది. పది పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ ఇరవై ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్స్‌లో అభిషేక్ పోరెల్ 18, కరుణ్ నాయర్ 31, కేఎల్ రాహుల్ 28, అక్షర్ పటేల్ 39, టెస్టన్ స్టబ్స్ 31, అశుతోష్ శర్మ 37 పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ క్రిష్ణ నాలుగు వికెట్లు తీశాడు. టాస్ గెలిచినప్పుడు కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాట్లాడుతూ... "మేము ముందుగా బౌలింగ్ చేస్తాము. ఇక్కడ చాలా వేడిగా ఉంది. వికెట్ కూడా చాలా బాగుంది. మేము గతం గురించి పెద్దగా ఆలోచించం. మళ్లీ పుంజుకోవడంపై దృష్టి పెట్టాం. గతంలో ఆడిన జట్టుతోనే వెళ్తున్నాం. రబాడా 10 రోజుల్లో తిరిగి వస్తాడని ఆశిస్తున్నాం.కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ... మేం కూడా ముందు ఫీల్డింగ్ చేయాలనుకున్నాను. వాతావరణం వేడిగా ఉండటంతో అయోమయంలో పడ్డాం. వాతావరణం కారణంగా నేను కొంచెం సందేహాస్పదంగా ఉన్నాం. బౌలర్లు అలసిపోవచ్చు. మేం బాగా స్కోర్ చేయాలని, డిఫెండ్ చేయాలని చూస్తాం. మేము మంచి ఆరంభాన్ని కోరుకుంటున్నాం. మేం మా వ్యూహాన్ని అమలు చేయాలని కోరుకుంటున్నాం. డ్రెస్సింగ్ రూమ్ కూల్‌గా ఉంది."




# బ్యాటింగ్ విభాగం విఫలమైంది ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ తీవ్ర అసంతృప్తి

ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పాటిదార్ బ్యాటింగ్ విభాగం విఫలమైందని పేర్కొంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణించినా, బ్యాటర్లు తగిన స్థాయిలో స్పందించకపోవడం వల్ల ఓటమి తప్పలేదని అన్నాడు. బెంగళూరులో వరుసగా మూడో ఓటమిని చవిచూసిన ఆర్‌సిబి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. అభిమానులు జట్టు పుంజుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. మ్యాచ్ ప్రారంభంలో పిచ్ పరిస్థితులు సహజంగా ఆటకు అనుకూలంగా ఉండకపోయినా, బౌలింగ్ యూనిట్ అయితే తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించిందని అన్నారు. కానీ, బ్యాటింగ్ విభాగం తగిన స్థాయిలో సహకరించకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ప్రారంభంలో తక్కువ పరుగులకు వికెట్లు కోల్పోవడం, భాగస్వామ్యాల లోపం వల్ల స్కోరు వేగంగా పెరగలేదని చెప్పారు. పడిక్కల్ ను పక్కన పెట్టిన నిర్ణయం పిచ్ పరిస్థితులపై ఆధారపడి తీసుకున్నదని తెలిపారు. అయినప్పటికీ, వికెట్ అంతగా చెడూగా లేదని, అది కవర్లలో ఎక్కువసేపు ఉండడం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు సహాయపడిందన్నారు. అయినా బౌలర్లు ఎలా బౌలింగ్ చేసినా, బ్యాటర్లు బాధ్యతగా ఆడాల్సిన అవసరం ఉందని పాటిదార్ పేర్కొన్నారు. "బౌలింగ్ యూనిట్ చాలా బాగా రాణించింది. అది పెద్ద సానుకూల అంశం. బ్యాటర్లు కూడా ఉద్దేశ్యంతో ఆడారు, కానీ కొన్ని తప్పులను మేం సరిదిద్దుకోవాల్సి ఉంది," అంటూ తన జట్టు లోపాలపై స్పందించారు. మ్యాచ్‌లో %=జదీ% టీమ్ 42 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి తీవ్రంగా ఒత్తిడిలో పడింది. టిమ్ డేవిడ్ అర్ధ సెంచరీతో (25 బంతుల్లో 50) కొంత మద్దతు ఇచ్చినా, మొత్తంగా జట్టు కేవలం 95 పరుగులు మాత్రమే చేయగలిగింది. బౌలింగ్ విభాగంలో జోష్ హేజిల్‌వుడ్ 3/14తో అద్భుతంగా రాణించినా, పంజాబ్ కింగ్స్ జట్టు 11 బంతులు మిగిలి ఉండగానే ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది. బెంగళూరులో ఇది ఆర్‌సిబికి వరుసగా మూడో ఓటమిగా నమోదవడం, సొంత మైదానంలో పరాజయాల పరంపర కొనసాగడం అభిమానులను నిరాశపరిచింది. రెండు జట్లు మళ్లీ ఏప్రిల్ 20న ముల్లన్‌పూర్‌లో తలపడనున్న నేపథ్యంలో, %=జదీ% తమ తప్పులను సరిదిద్దుకొని పుంజుకోవాలన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ ఓటమితో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై విమర్శలు తీవ్రమవుతున్నాయి. ప్లే ఆఫ్స్ అవకాశాలు కాస్త క్లిష్టంగా మారుతున్న వేళ, జట్టు కీలక ఆటగాళ్లు బాధ్యతతో ఆడాల్సిన అవసరం మరింత పెరిగింది. కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వం, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల స్పెషల్ ఇన్నింగ్స్‌లు మాత్రమే కాకుండా మిగిలిన బ్యాటర్ల సమిష్టి ప్రదర్శన కూడా కీలకం కానుంది. బౌలింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇస్తున్న నేపథ్యంలో, జట్టు విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ విభాగం ఆధారంగా నిలవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు తమ జట్టు తిరిగి గెలిచే దారిలోకి వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగిన ఇషాంత్ శర్మ

ఐపీఎల్ 2025లో 35వ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న పేసర్ ఇషాంత్ శర్మ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇషాంత్ తన 3 ఓవర్ల స్పెల్ లో 19 పరుగులిచ్చి డోనోవన్ ఫెరీరా వికెట్ తీసుకున్నాడు. అయితే ఈ మ్యాచ్ సమయంలో ఇషాంత్ శర్మ ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అశుతోష్ శర్మతో వాగ్వాదానికి దిగాడు.నిజానికి ఇదంతా ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ లో 19వ ఓవర్ సమయంలో జరిగింది. ఈ ఓవర్‌ను గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మ బౌలింగ్ చేశాడు. అశుతోష్ శర్మ తన ఓవర్ చివరి బంతికి స్ట్రైక్‌లో ఉన్నాడు. ఇషాంత్ అశుతోష్ కు షార్ట్ బాల్ వేశాడు. ఈ బంతి అశుతోష్ భుజానికి తగిలి వికెట్ కీపర్ వద్దకు వెళ్లింది. అయితే ఇషాంత్, గుజరాత్ జట్టు క్యాచ్ ఔట్ కోసం అప్పీల్ చేశారు. కానీ అంపైర్ ఔట్ ఇవ్వలేదు. బంతి తగిలిన తర్వాత అశుతోష్ పరుగు తీశాడు. అంపైర్ లెగ్ బైగా ఒక పరుగు ఇచ్చాడు.అశుతోష్ శర్మ బౌలింగ్ ఎండ్ కు చేరుకున్నప్పుడు అతనికి, ఇషాంత్ శర్మకు మధ్య చిన్న వాదన జరిగింది. ఇద్దరూ ఒకరితో ఒకరు ఏదో మాట్లాడుకుంటూ కనిపించారు. అయితే వారిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో తెలియదు. కానీ ఇషాంత్‌కు అశుతోష్‌పై ఏదో కోపం వచ్చినట్లు అనిపించింది. 19వ ఓవర్లో ఇషాంత్ శర్మ కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఆ ఓవర్ వేసిన తర్వాత ఇషాంత్ శర్మ మైదానం నుంచి బయటకు వెళ్లిపోయాడు.మ్యాచ్ గురించి చెప్పాలంటే, టాస్ ఓడిన తర్వాత మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్లకు 203 పరుగులు చేసింది. గుజరాత్ కు ఢిల్లీ 204 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.



# అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్న పాటిదార్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. శుక్రవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 18 బంతుల్లో 23 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక ఫోర్, ఒక సిక్సర్ ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ తో ఐపీఎల్లో అత్యంత వేగంగా వెయ్యి పరుగుల మార్కును దాటిన రెండో భారతీయ ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. కేవలం 30వ ఇన్నింగ్స్ లోనే రజత్ పాటిదార్ ఈ ఘనత సాధించాడు. దీంతో సచిన్ టెండూల్కర్, రుతురాజ్ గైక్వాడ్ (31 ఇన్నింగ్స్) లను అధిగమించి వెయ్యి పరుగుల క్లబ్ లో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అలాగే వెయ్యి పరుగులను 35 సగటు, 150కి పైగా స్ట్రైక్ రేట్ తో సాధించి, అత్యంత వేగంగా ఈ మార్కును చేరిన ఇండియన్ బ్యాటర్ గా నిలిచాడు. అందరికంటే మిన్నగా గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ కేవలం 25 ఇన్నింగ్స్ ల్లోనే వెయ్యి పరుగులను సాధించడం విశేషం. మరోవైపు తెలుగు కుర్రాడు ఠాకూర్ తిలక్ వర్మ 33 ఇన్నింగ్స్ లో ఈ మార్కును చేరుకుని ఈ జాబితాలో తన పేరు నమోదు చేసుకున్నాడు. అయితే పంజాబ్ తో మ్యాచ్ రజత్ కు పీడకలను మిగిల్చింది. ఐదు వికెట్లతో ఈ మ్యాచ్ లో ఆర్సీబీ పరాజయం పాలైంది. సొంతగడ్డపై వరుసగా మూడో ఓటమి కావడం గమనార్హం.పంజాబ్ పై ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని రజత్ పాటిదార్ వ్యాఖ్యానించాడు. పిచ్ ఎలాంటిదైనా కనీస ప్రదర్శన చేయాల్సిన అవసరముందని, ఆ విషయంలో తమ బ్యాటింగ్ యూనిట్ విఫలమైందని పేర్కొన్నాడు. పిచ్ ను చాలాసేపు కవర్లతో కప్పి ఉంచారని, అందుకే బౌలర్లకు అనుకూలించిందని, అయినప్పటికీ తమ బ్యాటర్లు మెరుగైన పార్ట్నర్ షిప్ లు నమోదు చేయలేదని పేర్కొన్నాడు. ఇక ఈ మ్యాచ్ లో తమ బౌలర్లు అద్భుతంగా రాణించారని, ఇదో సానుకూల అంశమని పేర్కొన్నాడు. ఇక తాజా ఫలితంలో ఈ టోర్నీలో నాలుగు విజయాలు, మూడు పరాజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఆర్సీబీ నిలిచింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్షంతో కుదించిన ఈ మ్యాచ్ లో నిర్ణీత 14 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 95 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్) సూపర్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, యజ్వేంద్ర చాహల్, హర్ ప్రీత్ బ్రార్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను పంజాబ్ కింగ్స్ 12.1 ఓవర్లలో 5 వికెట్లకు 98 పరుగులు చేసి, పూర్తి చేసింది. నేహాల్ వధేరా (19 బంతుల్లో 33 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. జోష్ హేజిల్ వుడ్ కు మూడు వికెట్లు దక్కాయి.

# ప్రసిద్ధ్ కృష్ణ అదిరే ప్రదర్శన



ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ దిల్లీ క్యాపిటల్స్ మ్యాచులో ప్రసిద్ధ్ కృష్ణ అదిరే ప్రదర్శన చేశాడు. సాధారణంగా అతడు రన్స్ ఎక్కువ ఇచ్చేస్తాడని అంతా అనుకుంటుంటాం. కానీ ఈ సారి అతడు అద్భుతం చేశాడు. తన అద్భుతమైన పేస్, సీమింగ్ బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి.. ప్రత్యర్థి జట్టు దిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయకుండా అడ్డుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అతడు 10.20 ఎకానమీతో 4 వికెట్లు తీసి కేవలం 41 పరుగులే సమర్పించుకున్నాడు. తద్వారా ఈ సీజన్ లో తన స్పెల్ లో బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ ను నమోదు చేశాడు. ఈ సీజన్ లో పర్పుల్ క్యాప్ హోల్డర్ గానూ అతడే కొనసాగుతుండటం విశేషం. ఈ మ్యాచులో ప్రసిద్ధ్ కృష్ణ .. దిల్లీ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (28)ను ఔట్ చేయడం బాగా ఆకట్టుకుంది. తన అద్భుతమైన యార్కర్ బంతితో రాహుల్ వికెట్ తీశాడు ప్రసిద్ధ్. దీంతో 4.4 ఓవర్ 58 పరుగులు వద్ద దిల్లీ తన రెండో వికెట్ ను కోల్పోయింది. ఆ తర్వాత సూపర్ ఫామ్ లో ఉన్న కరుణ్ నాయర్ ను షార్ట్ బాల్ వేసి ఊరించి మరీ పెవిలియన్ కు పంపాడు. దీంతో 8.2 ఓవర్ దగ్గర కరుణ్ నాయర్.. అర్షద్ ఖాన్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఫలితంగా 93 పరుగుల వద్ద మూడో వికెట్ కోల్పోయింది దిల్లీ. అనంతరం మళ్లీ దిల్లీ నాలుగో వికెట్ కోల్పోవడంలో ప్రసిద్ధ్ కృష్ణనే కీలకంగా వ్యవహరించాడు. సిరాజ్ బౌలింగ్ లో స్టబ్స్.. ప్రసిద్ధ్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 17 ఓవర్ లో రెండు వికెట్లు పడగొట్టాడు ప్రసిద్ధ్ కృష్ణ.17.1 ఓవర్ దగ్గర అక్షర్ పటేల్ ను పెవిలియన్ పంపాడు ప్రసిద్ధ్. ఆ వెంటనే 17.2 ఓవర్ వద్ద విప్రరాజ్ నిగమ్ ను కూడా ఔట్ చేశాడు. విప్రరాజ్ వికెట్ కీపర్ జోస్ బట్లర్ కు క్యాచ్ ఇచ్చి డకౌట్ గా వెనుదిరిగాడు. మొత్తంగా ఈ ఇన్నింగ్స్ లో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో అక్షర్ (39), అశుతోష్ శర్మ (37), కరుణ్ నాయర్ (31), ట్రిస్టన్ స్టబ్స్ (31) రాణించారు. కేఎల్ రాహుల్ (28) ఫర్వాలేదనిపించాడు. అభిషేక్ పోరెల్ (18), విప్రాజ్ నిగమ్ (0), డొనోవన్ ఫెరియెరా (1), స్టార్క్ ( 2 నాటౌట్), కుల్దీప్ (4 నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీయగా.. సిరాజ్, అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ, సాయికిషోర్ తలో వికెట్ తీశారు.

# అనుష్క, ప్రభాస్‌ల జంట ఫోటోలు

## ఎఐతో రూపొందించినట్లు ప్రచారం

ప్రభాస్‌- అనుష్క ఈ జంట పలు సినిమాలలో నటించి బెస్ట్ పెయిర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. వారు సినిమాలలోనే కాదు నిజ జీవితంలోను జట్టు కడితే చూడాలని ఎంతో మంది ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కొన్నాళ్లుగా వారిద్దరి రిలేషన్ గురించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. వారిద్దరు ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారని ప్రచారం జరిగింది. అంతేకాదు ఇటీవలే ఏఐతో వీరిద్దరి పెళ్లి ఫొటోలను క్రియేట్ చేయడంతోపాటు- వారికి పిల్లలు కూడా ఉన్నట్లు సృష్టించారు. ఇలా ప్రభాస్ అనుష్కలకి సంబంధించి నెట్టింట ఏదో ఒక ప్రచారం నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా ప్రభాస్, అనుష్క క్లోజ్ ఫొటోలని తెగ వైరల్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ , అనుష్క హగ్ చేసుకున్నట్టుగా ఉంది. ఏఐ సాయంతో ఈ ఫొటోలని రూపొందించినట్టు చెబుతున్నారు. ఇది చూసిన నెటిజన్స్.. ఎందుకు రా ఇలా తయారయ్యారు. ఫేక్ ఫొటోలని క్రియేట్ చేసినందుకు అభిమానులు మండిపడుతున్నారు. ఏది ఏమైన ఈ పిక్స్ మాత్రం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇప్పటికే ఎన్నోసార్లు డార్లింగ్ పెళ్లి గురించిన చర్చ సోషల్ మీడియాలో వైరలయ్యింది. గత పదేళ్లుగా ప్రభాస్ పెళ్లి గురించి ఏదోక వార్త వస్తూనే ఉంది. ప్రభాస్, అనుష్క జోడి తెలుగు చిత్రపరిశ్రమలో సూపర్ హిట్. వీరిద్దరు కలిసి మిర్చి, బాహుబలి చిత్రాలలో నటించి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. త్వరలో ప్రభాస్ స్పిరిట్ అనే చిత్రం చేయనున్నాడు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఇందులో కూడా అనుష్కని హీరోయిన్‌గా తీసుకున్నట్టు టాక్ నడుస్తుంది. ఇటీవల అనుష్క సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు ప్రభాస్‌తో జత కట్టేందుకు సిద్ధమైనట్టు- తెలుస్తుంది.



# శ్రీవారిని దర్శించుకున్న సమంత

శుభం చిత్రబృందంతో కలిసి రాక స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.

# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

## దానిపై అంతగా ఆసక్తి కూడా లేదు

## థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో నటి త్రిష కామెంట్స్



నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు- చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

## అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం

సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.




# ఓటిటిలోకి రానున్న

# మ్యాడ్ స్క్వేర్

ఇటీవల విడుదలైన యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ మూవీ 'మ్యాడ్ స్క్వేర్' ఎలాంటి విజయం అందుకుందో చెప్పక్కర్లేదు. ఉగాది కానుకగా మార్చి 28న గ్రాండ్‌గా వరల్డ్ వైడ్ రిలీజైన ఈ మూవీ కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్ అంశాలతో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్..లు హీరోలుగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు వసూలు చేసింది. 'మ్యాడ్' మూవీకి కొనసాగింపుగా రూపొందడంతో 'మ్యాడ్ స్క్వేర్' మూవీ పై మొదటి నుండి తెలుగు ప్రేక్షకుల మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఆ అంచనాలకు తగినట్లుగా ముగ్గురు హీరోలు తమ టాలెంట్ తో మంచి టాక్ తెచ్చుకున్నారు. ముఖ్యంగా లడ్డు యాక్టింగ్, కామెడీ టైమింగ్ బాగా ఆకట్టుకుంది. ఎన్టీఆర్ సక్సెస్ మీట్‌కి రావడం కూడా ఈ మూవీకి కొంత హెల్ప్ అయింది. ఇక ఈ చిత్రం థియేటర్స్‌లో రన్‌ని దాదాపు కంప్లీట్ చేసుకోవచ్చింది. దీంతో తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్‌కి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నది. ఈ చిత్రం ఈ ఏప్రిల్ 25 నుంచి అలరించేందుకు వచ్చేస్తుంది అని తెలుస్తుంది. అయితే పాన్ ఇండియా భాషల్లో కాకుండా కేవలం తెలుగులోనే ఈ చిత్రం రానున్నట్టు టాక్.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written